క్లుప్తంగా

పక్షి స్థావరాలతో మేలు



పక్షి స్థావరాలను ఏర్పాటు చేస్తున్న రైతులు

రాంబిల్లి: వరి పొలాల్లో పక్షిస్థావరాలు ఏర్పాటు చేయడంతో చీడపీడల బెడద తగ్గుతుందని ఏవో సుమంత సూచించారు. రైతులు తమ పొలాల్లో వీటిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ పక్షిస్థావరాలపై పక్షులు వాలి పురుగులను తినివేయడం ద్వారా చీడపీడల ఉధృతి తగ్గుతుందన్నారు. మోతాదుకు మించి యూరియా, క్రిమి సంహారక మందులు వినియోగించరాదని తెలిపారు.

నేటి నుంచి అయ్యప్ప ఆలయంలో భిక్ష ప్రారంభం



మునగపాకలోని అయ్యప్పస్వామి ఆలయం

మునగపాక: మండలంలోని మునగపాక,తిమ్మరాజుపేట గ్రామాల్లోని అయ్యప్పస్వామి ఆలయాల్లో బుధవారం నుంచి అయ్యప్ప మాల ధారణలకు అవసరమయ్యే ఏర్పాట్లు పూర్తి చేశారు. మునగపాక అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం నుంచి 50 రోజుల పాటు భక్తులకు ఉచితంగా భిక్ష సదుపాయం కల్పించనున్నారు. ఈ కార్యక్రమాన్ని భక్తులు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

నేడు కొడవటిపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష

కోటవురట్ల: కొడవటిపూడి గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు తెలిపారు. స్థానిక ఎంపీయూపీ స్కూల్‌లో ఉదయం 9 గంటలకు వైద్య శిబిరం ప్రారంభమవుతుందని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టోకెన్లు తీసుకోని వారు కూడా శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని చెప్పారు.

టి.సిరసపల్లిలో

మునగపాక: మండలంలోని టి.సిరసపల్లిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో మన్మథరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వెదురువాడలో

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని వెదురువాడలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.ఆర్ అండ్‌ఆర్ కాలనీ వైఎస్సార్ నగర్ పాఠశాలలో నిర్వహించే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

అమూల్ సభ్యులకు స్టీల్‌క్యాన్ల పంపిణీ

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని హరిపాలెం అమూల్ కేంద్రంలో సోమవారం సభ్యులకు స్టీల్ క్యాన్‌లు పంపిణీ చేశారు. అమూల్ పాల కేంద్రం అధ్యక్షురాలు కాండ్రేగుల అన్నపూర్ణ వీటిని పంపిణీ. బోనస్ కింద రూ.1.70 లక్షలు అందజేశారు.

ధ్వజస్తంభ నిర్మాణానికి ఇత్తడి సేకరణ



ధ్వజ స్తంభ నిర్మాణానికి హరిపాలెం వాసులు అందజేసిన ఇత్తడి సామాన్లు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని హరిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గమ్మ గుడి వద్ద ధ్వజ స్తంభ నిర్మాణానికి స్థానికుల నుంచి ఇత్తడిని సేకరిస్తున్నారు. స్థానిక భక్తులు ఇత్తడిని కానుకల రూపంలో అందజేస్తున్నారు. త్వరలోనే ధ్వజ స్తంభ నిర్మాణం చేపట్టనున్నట్టు స్థానిక పెద్దలు తెలిపారు.

కరుణచూపవమ్మా... కల్పవల్లి

- ఘనంగా ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు
- చివరి రోజు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ
- దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- పలు గ్రామాల్లో ఘనంగా నిమజ్జనోత్సవాలు

శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి.నవరాత్రి ఉత్సవాల్లో ఆఖరి రోజు విజయదశమి నాడు దుర్గామాతను రాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. దసరా సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, తమను కరుణించాలని అమ్మను వేడుకున్నారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో భారీఎత్తున అన్నసమారాధనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలు గ్రామాల్లో అమ్మవారి ప్రతిమలను మేళతాళాలు, డప్పువాయిద్యాలు, బాణసంచా వెలుగుల మధ్య ఘనంగా ఊరేగించి నిమజ్జనం చేశారు.

యలమంచిలి(అనకాపల్లి రూరల్): దసరా ఉత్సవాలు యలమంచిలి పట్టణం,మండలంలో వైభవంగా జరిగాయి.తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాలలో మంగళవారం అమ్మవారు రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణానికి సమీపంలో ఉన్న పెంజెరువు కనకదుర్గమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.దుర్గమ్మా..కరుణించమ్మా..అంటూ అమ్మవారిని కొలిచారు. పలువురు మహిళలు అమ్మవారికి చీర,రవిక,గాజులు,నల్లపూసలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ధర్మకర్త కొఠారు వరప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.పలువురు దాతలు ఆలయానికొచ్చిన భక్తులకు తాగునీరు, మజ్జిగ ఉచితంగా అందజేశారు. పట్టణంలోని గాంధీనగరం ఆధ్యాత్మిక గాయత్రీ జ్ఞానపీఠంలో చివరిరోజు శమీ పూజ, పూర్ణాహుతి నిర్వహించారు. ఇక్కడ శరన్నవరాత్రి ఉత్సవాలను వేద పండితుడు శిష్టాల బ్రహ్మేశ్వర సుబ్రహ్మణ్య సత్యనారాయణ శర్మ(బుజ్జి) శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాలను కమిటీ సభ్యుడు బరోడా శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించారు. దిమిలి రోడ్డు వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నేతి సురేష్ శరన్నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చివరి రోజు అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా భక్తులను అనుగ్రహించారు. పలువురు ఆర్యవైశ్యులు వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజలు,అభిషేకములు నిర్వహించారు. మండలపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిమలను డప్పు వాయిద్యాలు,బాణా సంచా కాల్పుల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

మునగపాక: మండల వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మాలలు ధరించిన భక్తులు 9 రోజుల పాటు నియమాలు పాటిస్తూ నవరాత్రి వేడుకలను ఘనంగా జరిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో పలు చోట్ల అమ్మవారి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. రాజుపేటలోని దుర్గాదేవి అమ్మవారిని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ దర్శించుకుని పూజలు చేశారు. మునగపాక గౌరీ పరమేశ్వరుల పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. మాలలు ధరించిన భక్తులు నాలుక,బుగ్గ,శరీరంపై శూలాలు ధరించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మంగళవరపుపేటలో అన్న సమారాధన జరిపారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): జిల్లాలో పేరొందిన అచ్యుతాపురం మండలంలోని అందలాపల్లి–హరిపాలెం భగీరథమ్మ వారి ఆలయంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి.భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా బారులు తీరారు. శూలాలు ధరించిన భక్తులు అగ్నిగుండాలు తొక్కి మొక్కులు తీర్చుకున్నారు.మధ్యాహ్నం నుంచి పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఉప్పవరంలో దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం ఎంపీపీ భర్త కోన బుజ్జి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నమరాజు వాసు,నడింపల్లి కృష్ణంరాజు,రావి శోభన్‌బాబు,చిన్ని శ్రీనివాసరావు, చందక శివ,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. అచ్యుతాపురం మండలంలోని తిమ్మరాజుపేటలో దర్గమ్మను వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ దర్శించుకన్నారు.దసరా సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.

రాంబిల్లి: మండలంలోని పలు గ్రామాల్లో విజయ దశమి పండగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. కొందరు సోమవారం మరికొందరు మంగళవారం విజయదశమిని నిర్వహించారు. పలు గ్రామాల్లో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, ప్రత్యేక దీపాలంకరణ నిర్వహించారు. పలుచోట్ల అన్నసమారాధనలు జరిగాయి.

నక్కపల్లి: విజయ దశమి వేడుకలను సోమవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల వద్ద సహస్రకుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రి ఉత్సవాల చివరి రోజున విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు తరలి వెళ్లారు. దేవవరం, ఉద్దండపురం,నక్కపల్లి, సారిపల్లిపాలెం, మనబానానిపాలెం,వేంపాడు తదితర గ్రామాల్లో అమ్మవారి విగ్రహాల వద్ద ప్రత్యేక కుంకుమ పూజలు, పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. దేవవరంలో చిన్నారులు నిర్వహించిన కోలాటం అందర్నీ ఆకట్టుకుంది, చినదొడ్డిగల్లు శ్రీరామపంచాయతన ఆలయంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయ ధర్మకర్త సత్యదేవ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

ఎస్.రాయవరం: మండలంలో సోమ,మంగళవారాలు విజయ దశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పలుగ్రామాల్లో అమ్మవారి ప్రతిమలను ఘనంగా నిమజ్జనం చేశారు. అడ్డురోడ్డు, పెదగుమ్ములూరు, రామయ్యపట్నం గ్రామాల్లో భారీ ఎత్తున జాతరలు నిర్వహించారు. అడ్డురోడ్డులోని ఆలయం వద్ద విద్యుత్‌దీపాల సెట్టింగ్‌లు ఏర్పాటు చేశారు. పి.ధర్మవరంలో సోమవారం రాత్రి బాణసంచా కాల్చడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పాయకరావుపేట: విజయదశమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో అమ్మవారి ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. మండలంలో మంగవరం, అరట్లకోట, రాజగోపాలపురం, పాల్మన్‌పేట, పెంటకోట తదితర గ్రామాల్లో, పట్టణంలోని దుర్గాలమ్మ చెట్టు, బైపాస్ సెంటర్‌లో గల అమ్మవారి దేవాలయం, దుర్గానగర్ ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. బృందావనంలో గల దుర్గాలమ్మ చెట్టు వద్ద నవదుర్గల నృత్యం ప్రదర్శించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, వైఎస్సార్ సీపీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, మాజీ ఎంపీటీసీ ధనిశెట్టి బుజ్జి, నాయకులు మైలపల్లి అశోక్ కుమార్, ఆలయచైర్మన్ ధనిశెట్టి తులసి, పంచాయతీ మెంబర్ ధనిశెట్టి మహేష్, కొశిరెడ్డి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల: దసరా ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. కనకదుర్గమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారి కి కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద వాహన పూజలు జరిగాయి. కైలాసపట్నంలో నెలకొల్పిన అమ్మవారిని మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, డి.వి.యువసేన గౌరవ అధ్యక్షుడు డి.వి .రాజగోపాలరాజుదర్శించుకుని పూజలు చేశారు.



రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన పెంజెరువు కనకదుర్గమ్మ



గాంధీనగరం ఆధ్యాత్మిక గాయత్రీ జ్ఞానపీఠంలో..



దిమిలిరోడ్డులోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



రాజుపేటలో దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుంటున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేపల్లి ప్రసాద్



కైలాసపట్నంలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణరాజు



భగీరథమ్మ సన్నిధిలో భక్తులు



నవదుర్గ నృత్యం చేస్తున్నకళాకారులు



తిమ్మరాజుపేట దుర్గమ్మను దర్శించుకుంటున్న బొడ్డేడ ప్రసాద్



రామయ్యపట్నంలో పూజలు చేస్తున్న భక్తులు



అడ్డురోడ్డులో విద్యుత్ దీపాల అంకరణ



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



భగీరథమ్మ ఆలయం వద్ద అగ్ని గుండాలు తొక్కుతున్న భక్తులు



ఆధ్యాత్మిక గాయత్రీ జ్ఞానపీఠంలో ...



దిమిలిలో దివ్యదుర్గ అమ్మవారి సన్నిధిలో పూజలు



దుర్గమ్మ అనుపోత్సవంలో చిన్నారుల కోలాటం



శరీరంపై శూలం ధరించిన భక్తుడు



ప్రత్యేక అలంకరణలో కన్యకాపరమేశ్వరి ..



దుర్గమ్మ అనుపోత్సవంలో చిన్నారుల కోలాటం



మంగళవరపుపేటలో నిర్వహించిన అన్న సమారాధన



దేవవరంలో కోలాటమాడుతున్న చిన్నారులు

నూకాంబికను దర్శించుకున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

అనకాపల్లిటౌన్: నూకాంబిక అమ్మవారి బాలాలయంలో అమ్మవారిని సోమవారం మంత్రి అమర్‌నాథ్ దర్శించుకుని, అమ్మవారి పంచలోహ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయని చెప్పారు. అంతకుముందు జ్యోతిప్రజ్వలన చేసి అమ్మవారి ధర్మప్రచార వారోత్సవ రథాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తల భవనాన్ని ప్రారంభించారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్, చైర్మన్ కొణతాల మురళీకృష్ణ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, రాష్ట్ర గవరకార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, ఎంపీపీ గొర్లి సూరిబాబు, 83వ వార్డు ఇన్‌ఛార్జి జాజుల రమేష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, సత్యనారాయణ స్వామి వివిధ దేవస్థానాల చైర్మన్లు కర్రి మహాలక్ష్మీ నాయుడు, ఆళ్ల నాగేశ్వరరావు, నుదురుపాటి తాతాజీ, పార్టీ సీనియర్ నాయకుడు దాడి జయవీర్, ఉగ్గిన అప్పారావు, సకలా గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ నూతన చాంబర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

క్రీడలతో ఆరోగ్యం

అనకాపల్లిటౌన్: క్రీడల ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్‌సెల్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా టేబుల్ టెన్నిస్ చైర్మన్ కాండ్రేగుల విష్ణుమూర్తి తెలిపారు. రాష్ట్రస్థాయి టేబుల్‌టెన్నిస్ పోటీల్లో జిల్లాక్రీడాకారుల ద్వితీయస్థానం సాధించినందుకు స్థానిక జార్జిక్లబ్ ఆవరణలో మంగళవారం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13 నుంచి 16వ తేదీవరకూ అనంతపురం జిల్లాలో జరిగిన పోటీల్లో జిల్లా క్రీడాకారులు ద్వితీయస్థానం సాధించడం శుభపరిణామమన్నారు. క్రీడల్లో అంతర్‌జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన క్రీడాకారులకు జగనన్న క్రీడాక్లబ్‌లద్వారా పోత్సాహం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ.రామకృష్ణ, కార్యదర్శి యల్లపు శ్రీనివాసరావు, కోశాధికారి దాడి బుజ్జి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

కశింకోట: స్థానిక 3వ సచివాలయ పరిధిలోని అఫీషియల్ కాలనీలో రూ.20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి మంగళవారం శ్రీకారంచుట్టారు. రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గడప గడపకు మనప్రభుత్వంలో ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేశారని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలి పారు. దీంతో పనులు ప్రారంభించినట్టు చెప్పారు.

దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని ఉప్పవరంలో దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం ఎంపీపీ భర్త కోన బుజ్జి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నమరాజు వాసు,నడింపల్లి కృష్ణంరాజు,రావి శోభన్‌బాబు,చిన్ని శ్రీనివాసరావు,చందక శివ,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న బుజ్జి

బావిలో పడిన ఎద్దును రక్షించిన గ్రామస్తులు



బావి నుంచి ఎద్దును బయటకు తీస్తున్న గ్రామస్తులు

పాయకరావుపేట: పాల్తేరు గ్రామంలో బావిలో పడిన ఓఎద్దును గ్రామస్తులు కాపాడారు. దేవవరపు బాబులు అనే వ్యక్తికి చెందిన ఎద్దు స్థానికంగా తిరుగుతూ గ్రామంలోని బావిలో పడిపోయింది. వెంటనే స్థానికులు స్పందించి కీర్తి గిరికి చెందిన పొక్లెయిన్‌తో ఎద్దును బయటకు తీసి రక్షించారు.

మరిడిమాంబ ఉత్సవం రేపు

కశింకోట: మండలం కేంద్రంలో మరిడిమాంబ ఉత్సవాన్ని గురువారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గవరపేటలోని కనక మహాలక్ష్మి వీధి, కస్పావీధి పొలాల్లో గల మరిడి మాంబ ఆలయాల్లో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. గత గురువారం అమ్మ వారి పుట్టుక ఉత్సవాన్ని నిర్వహించారు. అప్పటి నుంచి ఆలయంలో రోజూ పూజలు జరుపుతూ వారం రోజుల తర్వాత ఉత్సవం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

వైభవంగా బాబా పుణ్యతిథి



యలమంచిలి షిర్డీ సాయిబాబా మందిరంలో బాబా విగ్రహం ఎదుట దీపాలు వెలిగించిన మహిళా భక్తులు




అలంకరించిన సాయిబాబా విగ్రహం

యలమంచిలి(అనకాపల్లి రూరల్): యలమంచిలి పట్టణంలోని ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ వద్దనున్న షిర్డీ సాయిబాబా ఆలయం మంగళవారం సాయిబాబా నామస్మరణతో మార్మోగింది. ఈ ఆలయంలో బాబా 105వ పుణ్యతిథి (మహాసమాధి) మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు నగర సంకీర్తనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం 5 గంటలకు జమ్మి పూజ అనంతరం బాబా విగ్రహం ఎదుట దీపాలతో అలంకరణ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.బాబా పుణ్యతిథిని పురస్కరించుకుని మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో బాబాను దర్శించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రసాద వితరణ చేశారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు బరోడా శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పాయకరావుపేట: షిర్డీ సాయిబాబా సమాధి అయిన పుణ్యతిథి సందర్భంగా బాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో గల బృందావనం, ప్రశాంతి నగర్, మండలంలోని మంగవరం, అరట్లకోట తదితర గ్రామాల్లో సాయిబాబా ఆలయాల్లో భక్తులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా ఆలయాలను పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించి, పట్టణంలోని బృందావనంలో గల సాయిబాబా ఆలయంలో వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గపల్లి సాయిబాబాతో పాటు పలువురు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రామాలయానికి సొంత ఖర్చుతో విగ్రహాలు



రామాలయాన్ని పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ అనకాపల్లి పార్లమెంటు పరిశీలకుడు దాడి రత్నాకర్

కశింకోట: మండలంలోని పరవాడపాలెం గ్రామంలో పునర్నిర్మిస్తున్న రామాలయంలో విగ్రహాలను సొంత నిధులు సమకూర్చి అందజేయనున్నట్టు అనకాపల్లి పార్లమెంట్ వైఎస్సార్ సీపీ పరిశీలకుడు దాడి రత్నాకర్ తెలిపారు. పరవాడపాలెం రామాలయాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులతో మాట్లాడుతూ రూ.లక్షన్నర మేర వెచ్చించి సీతారామలక్ష్మణ సమేత హనుమంతుడు, లక్ష్మీ గణపతి విగ్రహాలను తయారు చేయించి ఆలయంలో ప్రతిష్ఠించడానికి సమకూరుస్తానన్నారు. అంతకుముందు కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. రామాలయ కమిటీ అధ్యక్షుడు గొంతిన లోవఅప్పారావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు వేగి దొరబాబు, మాజీ సర్పంచ్ దప్పు రామోజీ,మాజీ ఉప సర్పంచ్ కల్లెపల్లి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు గొంతిన గంగాధర్, గొంతిన శివనందినాయుడు, పరవాడ కామేశ్వరరావు, ఖాతా రమణ, పరవాడ రమణ, వార్డు సభ్యుడు గుర్రాల సత్యారావు పాల్గొన్నారు.